క్లుప్తంగా

స్టడీ మెటీరియల్ పంపిణీ



కొంకుదురులో స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ వీరమణి

బిక్కవోలు: కొంకుదురు గ్రామంలో పదో తరగతి విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సర్పంచి సత్తి వీరమణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పేదల చదువుల కోసం సీఎం జగన్ ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలోని సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి రాజా, పాఠశాల హెచ్‌ఎం మల్లిపూడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామేశ్వరం హైస్కూల్లో..



స్టడీమెటీరియల్ అందజేస్తున్న చినబాబు, ఉపాధ్యాయులు

పెదపూడి: రామేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. గ్రామ సర్పంచి, నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కొటికలపూడి చినబాబు చేతుల మీదుగా వాటిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి దుళ్ల వీరవెంకటసత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ గంగుమళ్ల ఈశ్వర వెంకట సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ కమిటీ నేత కొటికలపూడి గణేష్, ఉపాధ్యాయులు, పార్టీ గ్రామ కన్వీనర్ గాజుల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా డ్రైనేజీ నిర్మాణ పనులు



మర్రిపూడిలో పనులను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు చిరంజీవి

రంగంపేట: మర్రిపూడి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనులను సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు వేము చిరంజీవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మెయిన్ రోడ్డు ప్రక్కన డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు పోయే మార్గం లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి చొరవతో రూ.10 లక్షల నిధులు మంజూరు కావడంతో సమస్యకు పరిష్కారం లభించింది. మరో వారం పది రోజుల్లో పనులు పూర్తవుతాయని ఆయన తెలిపారు.

ఘనంగా ప్రసన్న వేంకటేశ్వర స్వామి కల్యాణం



బలభద్రపురంలో స్వామి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

బిక్కవోలు: బలభద్రపురంలో శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి స్వామివారి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లిడి గంగారెడ్డి ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



లక్ష్మీసుప్రజపార్వతిని అభినందిస్తున్న దృశ్యం

అనపర్తి: జాతీయ స్థాయి ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థిని బి.లక్ష్మీసుప్రజపార్వతి ప్రతిభ కనబరిచింది. మహారాష్ట్రలోని ముంబైలో నిర్వహించిన నేషనల్ ఆర్ట్స్ కాంపిటీషన్‌లో పాల్గొని రజిత పతకం సాధించింది. ఆమెను జీబీఆర్ విద్యాసంస్థల అధినేత తేతలి కొండబాబు, పాలక మండలి సభ్యుడు రామారెడ్డి అభినందించారు.

నేడు అవగాహన

రంగంపేట: ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల ఉద్యానవన అధికారి కె.దివ్యశ్రీ తెలిపారు. సోమవారం రాత్రి ఆమె మాట్లాడుతూ దొడ్డిగుంట గ్రామంలో రైతుభరోసా కేంద్రం వద్ద మంగళవారం ఉదయం పది గంటలకు పతాంజలి ఫుడ్స్, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో తోటలు సాగు చేసే రైతులకు అవగాహన కల్పించనున్నారు.

తెలుగుదనం ఉట్టిపడేలా..

- సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి
- పాఠశాలల్లో ముందస్తు పండగ సంబరాలు
- వివిధ వేషధారణల్లో చిన్నారులు



సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగిమంట వెలిగిస్తున్న ఉపాధ్యాయులు

బిక్కవోలు: భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, తెలుగువారు దేశ విదేశాలలో ఎక్కడ ఉన్నా పండగను ఘనంగా నిర్వహించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు సంప్రదాయలను చాటి చెబుతున్నారు. సోమవారం పందలపాక గ్రామంలోని ఉన్న ఉన్నత పాఠశాల వద్ద ముందుస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి మాట్లాడుతూ పండగను సాంప్రదాయాలకు అనుగుణంగా ఆటపాటలలో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ముగ్గులు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బొమ్మ కొలువు, విచిత్ర వేషధారుణలు అలరించాయన్నారు. ముగ్గులు పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలోని జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్ రొంగల పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ మచ్చాపాప, మాజీ జెడ్పీటీసీ కిలపర్తి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ పడాల వీరాఘవరెడ్డి, కొంకుదురు ఉన్నత పాఠశాల సర్పంచి సత్తివీరమణ, సొసైటీఅధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం మల్లిపూడి శ్రీనివాస్, ఊలపల్లిలో పాఠశాల హెచ్‌ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

సంక్రాంతి వేళ.. ఆనంద హేల

అనపర్తి: స్థానిక పాతవూరులోని కేఏఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకొన్నారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సంబరాల్లో విద్యార్థులు సందడి చేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు పెట్టి ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ విశిష్టత, సంస్కృంతి, సంప్రదాయాలు, విద్యార్థులకు తెలియజెప్పేలా వేడుకలు



బొబ్బిల్లంక హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

నిర్వహించినట్టు ఉపాధ్యామయులు తెలిపారు. అనంతరం రంగవల్లుల పోటీలు, సంప్రదాయ వస్త్రాలంకరణ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.



ఊలపల్లిలో హరిదాసుకు బియ్యం వేస్తున్న విద్యార్థులు

బొబ్బిల్లంక హైస్కూల్లో..

సీతానగరం: మండలంలోని బొబ్బిల్లంక జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో 2 ముత్యాలు భోగి మంటను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హరిదాసు వేషధారణ, గొబ్బెమ్మలు, సంక్రాంతి ముగ్గులు, కోలాటం, భోగి మంటలు, గాలిపటాలు, డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.సుందరరావు, ఉల్లి రామకృష్ణ, రేష్మ, రాజమ్మాయి, మోహనరావు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- ఉత్సాహంగా 'క్లీన్ రాజానగరం'
- వీధులను శుభ్రం చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు



దివాన్ చెరువులో పారిశుధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: ఇంటిని ఎలా పరిశుభ్రంగా చూసుకుంటామో, మన పరిసరాలను కూడా అలాగే చూసుకోవాలని, పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన క్లీన్ రాజానగరం కార్యక్రమానికి సోమవారం దివాన్ చెరువు నుంచి శ్రీకారం చుట్టారు. పారిశుధ్య కార్మికులతో కలిసి డ్రైనేజీలు, వీధులను శుభ్రం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆహ్లాద వాతావరణంలో ఆనందకర జీవనాన్ని పొందవచ్చన్నారు. క్లీన్ రాజానగరం కార్యక్రమాన్ని 13వ తేదీ వరకూ ఉద్యమంగా చేపట్టాలన్నారు. ఆపై నిరంతరం పరిశీలన చేస్తూ, ప్రజలలో చైతన్యం తీసుకురావాలని గ్రామ సచివాలయాల సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీపీఓ జానా సత్యనారాయణ, ఎంపీడీఓ ఇన్‌చార్జి ఎం.సుబ్రహ్మణ్యం, ఈఓపీఆర్డీ ఇన్‌చార్జ్ కె.శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు మండారపు వీర్రాజు, గంగిశెట్టి సోమేశ్వర్రావు, వేమగిరి కృష్ణ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన

సీతానగరం: క్లీన్ రాజానగరం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మిర్తిపాడులో సోమవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి డి.విజయదుర్గ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీటీసీ మాకిరెడ్డి దేవి, వైఎస్సార్ సీపీ నాయకులు జొన్నలగడ్డ సత్యనారాయణ, సాయి కళ్యాణ్ తదితరులు ఫ్లెక్సీలతో చేపట్టి ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీ పారిశుధ్య కార్మికులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు

కోరుకొండ మండలంలో..

మధురపూడి: క్లీన్ రాజానగరం కార్యక్రమం కోరుకొండ మండలంలో ఉత్సాహంగా జరిగింది. ఆయా గ్రామాల్లో వీధులను వైఎస్సార్ సీపీ నాయకులు శుభ్రం చేశారు. బూరుగుపూడి అంబేడ్కర్ విగ్రహం సమీపంలోని ఓపెన్ జిమ్ నుంచి రామాలయం వరకూ గల మెయిన్ రోడ్డుపై చెత్తను తొలగించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు కంటే వినయ్ తేజ, వైఎస్సార్ సీపీ నాయకులు ఏవీఎస్ఎన్ మూర్తి, పిట్టా కృష్ణ, ఏడిద పండు, పంచాయతీ కార్యదర్శి తాతపూడి జోకబ్‌రాజు పాల్గొన్నారు.



మిర్తిపాడులో క్లీన్ రాజానగరం కార్యక్రమం



బూరుగుపూడిలో శుభ్రం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జాతీయ టీటీ పోటీలకు ఎంపిక



ప్రభాత్ సాయి

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): నగరానికి చెందిన తీగిరెడ్డి శ్రీప్రభాత్‌సాయి జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యాడు. గౌతమీ టేబుల్ టెన్నిస్ అకాడమీ కోచ్ వీటీవీ సుబ్బారావు సోమవారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. కోల్‌కతా నేతాజీ ఇండోర్ స్టేడియంలో మంగళవారం నుంచి ఈ నెల 14వ తేదీ వరకూ 85వ అంతర్రాష్ట్ర యూత్ అండ్ జూనియర్ జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలు జరుగుతున్నాయన్నారు. ఈ పోటీల అండర్-19 విభాగంలో ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టుకు సాయి కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని, వ్యక్తిగత విభాగంలో కూడా పాల్గొంటాడని వివరించారు. గత ఏడాది రాష్ట్రంలో జరిగిన వివిధ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో విజయం సాధించడం ద్వారా సాయి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. అతడిని జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు విశ్వనాథం భాస్కరరామ్, అకాడమీ అధ్యక్షుడు జేవీవీ అప్పారెడ్డి తదితరులు అభినందించారు.

పండగలా పింఛన్ల పంపిణీ

- లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



సంపరలో లబ్ధిదారుడికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: ప్రభుత్వం పెంచిన రూ.3వేల సామాజిక పింఛన్ల పంపిణీ గ్రామాల్లో పండగ వాతావరణంలో జరిగింది. మండలంలోని సంపర, కాండ్రేగుల, శహపురం, పుట్టకొండ, జి.మామిడాడ, పెద్దాడ, దోమాడ, పెదపూడి తదితర గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఆయా గ్రామాల సర్పంచులు అద్దంకి మాచరమ్మ, కెవివి సత్యనారాయణ, వనుం శాంతకుమారి, వల్లు వెంకటరమణ, లంక మున్ని, దొకుబుర్ర మీనాక్షి, కలవల కృష్ణమూర్తి, మీనవల్లి శారదదేవి, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పేపకాయల వెంకటరమణ, చందాళ్ల పార్వతీ, సమ్మంగి దుర్గాప్రసాద్, కర్రి వెంకటపద్మావతి, ఉప సర్పంచి మేడపాటి తాతారెడ్డి, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మోతాదు మించితే ముప్పే..

- అధిక ఎరువుల వినియోగంతో నష్టం
- భూసారం కోల్పోయే ప్రమాదం



పందలపాకలో పొలంలో ఎరువులు చల్లుతున్న రైతు (ఫైల్)

బిక్కవోలు: మోతాదుకు మించి ఎరువులు, పురుగు మందుల వాడడంతో అనేక అనర్థాలు కలుగుతున్నాయి. వాటివల్ల తెగుళ్ల నశించడానికి బదులు సరికొత్తగా తెగుళ్లు పుట్టుకొస్తున్నాయి. ఏటేటా అధిక శక్తి కలిగిన మందులను పొలాల్లో పిచికారీ చేసుకుంటూ పోతున్నారు. వీటివల్ల రైతులకు పెట్టుబడి పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులపైనా ప్రతికూల ప్రభావం ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

50 వేల ఎకరాల్లో రబీ సాగు

నియోజకవర్గంలో అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట, మండలాల్లో సుమారు 50 వేల ఎకరాల్లో రబీ వరి సాగు జరుగుతోంది. అయితే సాగు సమయంలో అవసరానికి మించి 15 నుంచి 25 శాతం అధికంగా ఎరువులు, పురుగు మందులను రైతులు వాడుతున్నారని అంచనా. తాము సిఫారసు చేసిన మందులు మాత్రమే వినియోగించాలని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. కానీ కొందరు రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగం బాగా పెంచేశారు. దీని కారణంగా పెట్టుబడులు ఎక్కువ కావడంతో పాటు జీవం లేని భూమి తయారవుతోంది.

రైతులకు అవగాహన

రసాయన ఎరువుల వాడకం తగ్గించడంతో పాటు భూసారం పెంచేలా వ్యవసాయశాఖ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రైతులను ప్రోత్సహిస్తూ రాయితీపై వర్మీకంపోస్టు యూనిట్లు అందిస్తోంది. కానీ రైతులు వాటిని తీసుకోవడం లేదు. వానపాముల ద్వారా వచ్చే ఎరువుల వల్ల పంటకు ప్రయోజనంతో పాటు నాణ్యమైన ఉత్పత్తులను పెంచుకోవచ్చని వ్యవసాయశాఖ ప్రచారం చేస్తున్నా.. రైతులు ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం 75 శాతం రైతులందరూ కౌలుదారులే కావడం వల్ల ఈ పథకాలను పొందడానికి సాంకేతిక నిబంధనల వల్ల వీలు కావడం కావడం లేదని కొందరు చెబుతున్నారు.

సేంద్రియ ఎరువులతో ప్రయోజనం



భూసారానికి అనుగుణంగానే ఎరువులు, పురుగు మందులను వినియోగించాలి. అనవసర ఎరువుల వల్ల రైతుకు పెట్టుబడి పెరిగి తద్వారా భూమి నిస్సారమై పంటలకు పనికి రాకుండా పోతుంది. మట్టి నమూనాల సేకరణలో ఏటేటా చౌడు భూముల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఎరువుల అధికంగా వాడడం వల్ల నష్టమే తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదు. సేంద్రియ ఎరువులను వినియోగిస్తే సాగు వ్యయ తగ్గి భూసారం పెరుగుతుంది. రైతులకు ఈ విషయంపై అవగాహన పెంచుతున్నా సాగు సమయంలో ఎరువులను విపరీతంగా వాడుతున్నారు.

– శామ్యూల్ జాన్, వ్యవసాయశాఖ అధికారి, బిక్కవోలు

డాక్టర్ పద్మలత, శ్రీనివాస్‌కు పురస్కారాలు

సీటీఆర్ఐ: ప్రపంచ తెలుగు మహాసభల్లో అందించిన సేవలకుగాను నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు, శ్రీలత ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అనుసూరి శ్రీనివాస్, డాక్టర్ పద్మలత దంపతులకు సేవా పురస్కారాలు లభించాయి. మూడు రోజుల పాటు గైట్ కళాశాలలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో డాక్టర్ అనసూరి దంపతులు వైద్యపరంగా, సభలు విజయవంతం కావడానికి తమవంతు సహకారం అందించారు. అలాగే వారు కోవిడ్ సమయంలో అనే సేవలు అందించారు. వాటికి గుర్తింపుగా మహాసభల నిర్వాహకులు ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల అధినేత చైతన్య రాజు సారథ్యంలో సేవా పురస్కారాలకు వీరిని ఎంపిక చేశారు. సభలకు హాజరైన నాగాలాండ్ గవర్నర్ ఎల్‌ఏ గణేశన్ చేతుల మీదుగా డాక్టర్ అనసూరి పద్మలత, డాక్టర్ శ్రీనివాస్ అందుకున్నారు.

వైద్యసదుపాయాలపై ఆరా

కంబాలచెరువు: స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని మానసిక చికిత్స కేంద్రాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రత్యూష కుమారి సోమవారం సందర్శించారు. ఆ విభాగంలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. మానసిక రుగ్మతల నుంచి పూర్తిగా ఉపశమనం పొందిన వారిని, తిరిగి వారి కుటుంబ సభ్యుల్లో కలిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా అందిస్తామన్నారు. మానసిక రోగులు వైద్యుల సలహాలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చన్నారు.

ప్లాస్టిక్ బుట్టలు సిద్ధం

సీతానగరం: మండల గ్రామ పంచాయతీలకు అందించడానికి ప్లాస్టిక్ బుట్టలు సిద్ధంగా ఉన్నాయని ఎంపీడీవో కె.రమేష్ తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ ఆకుపచ్చ, నీలం రంగుల ప్లాస్టిక్ బుట్టలు స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నాయన్నారు. వీటిని ఆయా గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి ఇంటికీ రెండు చొప్పున ఉచితంగా అందిస్తారన్నారు.

అలరించిన గాత్ర కచేరీ



గాత్ర కచేరీ నిర్వహిస్తున్న మల్లాది బ్రదర్స్, బృందం

అనపర్తి: స్థానిక శారదా సంగీత కళాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలలో భాగంగా సోమవారం విజయవాడకు చెందిన మల్లాది బ్రదర్స్ తమ గాత్ర కచేరితో శ్రోతలను అలరించారు. కార్యక్రమంలో విద్వాంసులు మల్లాది శ్రీరామప్రసాద్, డాక్టర్ మల్లాది రవికుమార్ వివిధ త్యాగరాజ కీర్తనలతో రాగరంజితం చేశారు. వీరికి వయోలిన్‌పై యం.సింధునాగేశ్వరి, మృదంగం బీవీఎస్ ప్రసాద్, మోర్సింగ్ జి.వెంకటేష్ వాద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి వెంకటరెడ్డి, మారెళ్ళ గంగరాజు శర్మ, నల్లమిల్లి నాగిరెడ్డి, కొవ్వూరి రామారెడ్డి, సమితి ప్రతినిధులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, నల్లమిల్లి వెంకట మునీశ్వరరెడ్డి, నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్‌తో కోరుకొండ హైస్కూల్ విద్యార్థులు

మధురపూడి: కోరుకొండ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వీటిని అందించింది. కోరుకొండ హైస్కూల్లో హెచ్‌ఎం ఎంఎస్ మణి కుమార్, గుమ్ములూరులో హెచ్‌ఎం గంగాభవాని ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్ పర్సన్ నక్కా రాంబాబు పాల్గొన్నారు.

సారాబట్టీలపై దాడులు



స్వాధీనం చేసుకున్న సామగ్రితో అధికారులు

రంగంపేట: ఈలకొలను గ్రామంలో సారా బట్టీలపై సెబ్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గ్రామానికి చెందిన దివిరెడ్డి సత్యనారాయణ పట్టుకున్నామని, అతని నుంచి 55 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెంకటలక్ష్మి తెలిపారు. 1900 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశామన్నారు. ఎస్ఐ శేఖర్‌బాబు ఉన్నారు.

ముగిసిన చతుర్వేద మహాయాగం



చతుర్వేద మహాయాగం వద్ద పూర్ణాహుతి ఇస్తున్న పండితులు

రాజానగరం: ప్రపంచ శాంతి, లోకకల్యాణాన్ని కోరుతూ గైట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన చతుర్వేద మహాయాగం, శ్రీవారి వైభవాలు సోమవారం నాటితో వైభవంగా ముగిశాయి. చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు) దంపతులు, కిమ్స్ వైద్య కళాశాల ఎండీ కె.రవి కిరణ్‌వర్మ దంపతులు, గైట్ ఇంజినీరింగ్ కళాశాల ఎండీ కె. శశికిరణ్‌వర్మ దంపతులతో దివి బాలాజీ దీక్షితులు ఆధ్వర్యంలో వైఖానస ఆగమ విధానంలో శ్రీవారికి, అమ్మవారికి వైభవోత్సవాన్ని వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే మహా సుదర్శన యజ్ఞం, నిత్య కైంకర్యాలతో ఈ ఐదు రోజులు శ్రీవారి సేవలు వైభవంగా జరిగాయి. కోనసీమ జిల్లా మురమళ్లకు చెందిన వేద పండితుడు గంటి సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహించిన చతుర్వేదయాగం కూడా పూర్ణాహుతితో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బైర్రాజు ప్రసాదరాజు, రాజానగరం సీఐ కాశీ విశ్వనాథ్, క్షత్రియ పరిషత్ సభ్యులు సత్యనారాయణరాజు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

ఇద్దరు సీఐల బదిలీ

కంబాలచెరువు: జిల్లాలో ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ ఏలూరు రేంజ్ డీఐజీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బొమ్మూరు పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేస్తున్న ఆర్.విజయ్‌కుమార్, రాజమహేంద్రవరం రెండో పట్టణ సీఐగా పని చేస్తున్న టి.గణేష్‌ను విజయవాడ ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ చేశారు.